ANDHRA JYOTHI

# ఆంధ్రజ్యోతి

Hyderabad

హైదరాబాద్

మంగళవారం 23-7-2013 20 పేజీలు



## 'పప్పెట్ షో శక్తివంతమైన ప్రచార సాధనం'




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విక్కీహార్ట్

నల్లకుంట: భారతదేశంలోని అతిపురాతనమైన జానపద కళ (పప్పెట్ షో)బొమ్మలాటను ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రజలకు చేరువ చేయడానికి విదేశీ వనిత విక్కీహార్ట్ (ఇంగ్లాండ్), డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగించి మనస్సును కుదుటపరిచే అద్భుతమైన కళ పప్పెట్ షో అన్నారు. జానపద గాథలు, జరుగుతున్న కథలను బొమ్మలు చెప్పే కథలే ఈ బొమ్మలాట అన్నారు. లైంగిక వేధింపులు, మద్యపానం, పొగత్రాగడం వంటి వాటితో కలిగే దుష్పరిణామాలను ఈ బొమ్మలు హృదయానికి హత్తుకునేట్లు చెబుతాయన్నారు.

మ్యాజిక్ ఇన్ అవర్ హ్యాండ్స్ పేరుతో బొమ్మలాటను తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ ఆఫ్ పప్పెట్స్ పేరిట సంప్రదాయబద్ధంగా వస్తున్న మయన్మార్ (బర్మా) బొమ్మలాటను డాక్యుమెంటరీగా రూపొందించడం జరిగిందన్నారు. దీనికి 2012లో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో అవార్డు లభించిందన్నారు. భారతదేశంలో తన మూడో పర్యటనలో భాగంగా బొమ్మలాటలు ప్రదర్శించే పద్మిని రంగరాజన్ సహకారంతో డాక్యుమెంటరీ రూపొందించనున్నట్లు ఆమె తెలిపారు. బొమ్మలాట ఓ శక్తివంతమైన ప్రచార సాధనం అన్నారు. వివిధ అంశాలను బోధిస్తూ సందేశాత్మకంగా 45 నిమిషాల నిడివితో త్వరలో ఈ డాక్యుమెంటరీ పూర్తి చేయనున్నట్లు విక్కీహార్ట్ వివరించారు. విలేకరుల సమావేశంలో పద్మిని రంగరాజన్, సైమన్ టెంపుల్ పాల్గొన్నారు.

**Andhra Jyothi-Hyderabad**

**23-7-2013, Page no 7**
**Nallakunta**

**Puppetry Show Shakthivantamaina Prachara Sadanam-Puppet show is powerful tool for awareness building'**

Indigenous folk art form of India- Bommalatta-Puppetry is disappearing from the main stream'. In order to make it realize to the Indian Population and the world, Ms Vicky Hart Foreigner Lady from England said her documentary film is all about this art form.

During the press meet at NSS Hyderaguda on Monday, she said that Puppet show art form not only entertains but also touches hearts. The folktales stories are the stories of Puppets-she said. Sexual Harassment, Alcoholisms, Drug addictions and their bad effects are best expressed by puppet plays that make each individual think moves and sensitizes. Her film 'Magic In Our Hands' a 45 minutes documentary film on Puppetry is going to be premiered shortly in which she has focused on different issues and styles of Puppetry. By now she has already made a documentary film called 'Master of puppets' that talks about traditional Puppet art of Myanmar (Burma). Her film received International Film Award in 2012. This is her third visit to India and with the help extended by Padmini Rangarajan she is able to make and complete her documentary film-She said. Padmini Rangarajan and Simon Temple participated in the press meet.